
ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
సోమవారం
27 జనవరి 2025

# సంక్షేమ పథకాలను ప్రారంభించిన కలెక్టర్

**ప్రజానావ, హుస్నాబాద్ :** సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం పోరెడ్డిపల్లిలో నాలుగు సంక్షేమ పథకాలను జిల్లా కలెక్టర్ మనుచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ తప్పకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని తెలిపారు. అంతేకాకుండా సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు రానివారు ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పిస్తే, వెరిఫై చేసి అర్హత ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల బహుమతుల ప్రదానం




**ప్రజానావ, హుస్నాబాద్ :** వాజ్‌పాయ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల వాజ్ పాయ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్వైకే మై భారత్ సిద్దిపేట సహకారంతో తాలుకా స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సెలవుల కారణంగా మైనార్టీ స్కూల్ జట్టుకు బహుమతులు అందజేయలేదు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కబడ్డీ విజేత మైనార్టీ స్కూల్ జట్టుకు బహుమతులు, సర్టిఫికెట్అందజేశారు. మోడల్ స్కూల్ విద్యార్థులు రన్నింగ్ విజేత, రన్నరప్ కు సర్టిఫికెట్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ స్కూల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, వాజపేయి యూత్ అసోసియేషన్ సభ్యులు బత్తుల శంకర్ బాబు, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్ , రాయికుంట చందు, వేల్పుల నాగార్జున్, పోలోజు రాజేందర్ చారీ, నారోజు నరేష్, కోంకటి కిశోర్, బెజ్జంకి సతీష్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.




# సంక్షేమ పథకాల ప్రారంభం

**ప్రజానావ, బెల్లంపల్లి:** నాలుగు సంక్షేమ పథకాలను బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ రైతు వేదికలో స్పెషల్ ఆఫీసర్ దుర్గ ప్రసాద్, ఆర్డీవో హరికృష్ణ ప్రారంభించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ఎంపీడీవో వినిపించారు. అనంతరం లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ మహేందర్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి బత్తుల రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు సంకూర్ శంకర్, ఆసంపల్లి నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు భామండ్లపల్లి భరత్, తొకల మల్లేష్, తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో మహేందర్, వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్, అన్ని శాఖల ప్రభుత్వా అధికారులు, కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామస్తులు పెద్ద పాల్గొన్నారు.

# నిత్య జనగణమన ప్రథమ వార్షికోత్సవం

### జాతీయ జెండా ఆవిష్కరించిన బెల్లంపల్లి ఏసీపీ



**ప్రజానావ, బెల్లంపల్లి:** బెల్లంపల్లి పట్టణంలో జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పోలీసు శాఖ సహకారంతో నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం నేటితో ప్రథమ వార్షికోత్సవం పూర్తి చేసుకోగా, ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా వద్ద 40 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశ భక్తి సమైక్యత భావం పెరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సంవత్సరం నుండి నిర్వహిస్తున్న జనహిత సభ్యులని అభినందించారు. బెల్లంపల్లి బ్రాంచ్‌పాఠశాల విద్యార్థులు 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకంతో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ , ఒకటవ టౌన్ సీఐ దేవయ్య, బ్రాంచి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది ,జనహిత సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.






# శ్రీ వెంకటేశ్వరకాలనీలో..

**ప్రజానావ, కరీంనగర్:** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర, సుధాకర్ రెడ్డి , ముత్యాల శంకర్ శర్మ , మృత్యుంజయం, బైరి లక్ష్మయ్య, రాజిరెడ్డి, మృత్యుంజయం, బండి మొగిలి, అనంతరెడ్డి, నారాయణ, చిందం అంజి, బొంతల రాణి , శోభ శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ప్రధాన అర్చకులు తిరునగిరి చక్రధర స్వామి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు



**ప్రజనావ, హుస్నాబాద్:** బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు హుస్నాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరై హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి ఆయన ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో..



**ప్రజానావ, హుస్నాబాద్:** బీజేపీ హుస్నాబాద్ పట్టణశాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పార్టీ పిలుపుమేరకు రాజ్యాంగ పీఠికను ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయికుంట చందు, తగరం లక్ష్మణ్, ఉపాధ్యక్షులు భోగ మహేష్, వడ్డేపల్లి లక్ష్మయ్య, కార్యదర్శి వేల్పుల నాగార్జున్, ఎస్సీ మోర్చా పట్టణాధ్యక్షుడు కొంకటి కిషోర్, సీనియర్ నాయకులు కొత్తపల్లి అశోక్,గుత్తికొండ విద్యాసాగర్ అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆషాడం శ్రీనివాస్, పూదరి శ్రీనివాస్, కాగిత మధుసూదన్ రెడ్డి కవ్వ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో..



**ప్రజానావ, హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్లు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం, ఏసీపీ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినం గణతంత్ర దినోత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత ,కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో..

ప్రజానావ, కరీంనగర్: మాధవ సేవా సమితి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ పట్టణంలోని కేశవ నిలయం ఆర్ఎస్ఎస్ సంఘ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాధవ సేవా సమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలకులు నిరంజనా చారి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, భారత రాజ్యాంగ విశిష్టత గురించి మాట్లాడారు. గణతంత్ర వేడుకల్లో ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ సహ సంఘ చాలకులు డాక్టర్ చక్రవర్తి రమణాచారి, నగర సంఘ చాలకులు శ్రీనివాసరెడ్డి, విభాగ కార్యకారిణి సభ్యులు మల్లోజుల కిషన్ జి, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంటా తిరుమల, ప్రాంత సొసైటీ ప్రముఖ మోహన్ రావు, విభాగ ప్రచారక్ భాను చందర్, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ ,సభ్యులు , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో..



**ప్రజానావ, కరీంనగర్:** కరీంనగర్జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాల చైర్మన్ సత్తు మల్లేశం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, పులి ఆంజనేయులు గౌడ్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, వైద్యుల అంజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థలో..

**ప్రజా నావ, కరీంనగర్:** కరీంనగర్ నగరపాలక సంస్థలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మేయర్ యాదగిరి సునీల్ రావు, పాలకవర్గ సభ్యుల సమక్షంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ మార్కెట్ రిజర్వాయర్, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ భవనంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ జెండావిష్కరణ చేశారు. ఈ వేడుకల్లో డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో..

**ప్రజా నావ, కరీంనగర్:** కరీంనగర్‌లోని స్థానిక భగత్ నగర్ లోని ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ జవాన్ పి.అశోక్, భగత్ నగర్ కాలనీ అసోసియేషన్ బాధ్యులు, ప్రసన్న హరికృష్ణ టీం సభ్యులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

